GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 05 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 04-09-2024 | పేజీలు : 3

ఆక్రమణల వల్లే ఖమ్మంలో...

వరదలు

- మాజీమంత్రి పువ్వాడ ఆక్రమణలపై చర్యలు
- సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సూచన
- ఆకేరు వంతెన పరిశీలన

టి మీడియా, సెప్టెంబర్ 3 ఖమ్మం బ్యూరో/మహా భూబాద్ :

ఖమ్మంలో ఆక్రమణల వల్లనే వదరలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో మున్నేరు వరద ముంపుకు గురైన ప్రాంతాలను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. రాత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసంలో బసచేశారు. ఉదయం ఆయన మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. ఖమ్మంలో వరదలకు కారణం ఆక్రమణలేనని అన్నారు. గతంలో గొలుసు కట్టు చెరువులు ఉండేవన్నారు. మున్నేరు రిటైర్నింగ్ వాల్ ఎత్తు పెంచడం అనేది ఇంజనీర్లతో మాట్లాడిచూస్తాం.. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి అవసరం అనుకుంటే ఆక్రమణలు తొలగిస్తామని సీఎం తెలిపారు. మిషన్ కాకతీయ అనేదే కమీషన్ కాకతీయ అని దివంగత నాయిని నర్సింహారెడ్డి అసెంబ్లీలోనే చెప్పాడని రేవంత్ పేర్కొన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పటిష్టం చేశామని గత పాలకులు చెప్పుకున్నారు.. మరి గతంలో తెగని చెరువులు, ఇప్పుడు ఎందుకు తెగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.దాదాపు 42సెంటీమీటర్ల వర్షం అంటే ఇది అత్యధిక వర్షపాతం. 75సంవత్సరాల్లో ఇంత వర్షం పడలేదు. అంతవిపత్తు జరిగినా ప్రాణనష్టాన్ని తగ్గించడం అంటే అది ప్రభుత్వ ముందు చూపే. వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదం. ఆయన ముందు మీ నాయకుడు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాలువలు ఆక్రమించి కట్టిన హాస్పిటల్ విషయంలో స్పందించాలి. హరీశ్ రావు అక్కడకు వెళ్లి దగ్గరుండి ఆక్రమణలు తొలగించమనిచెప్పి ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్ అన్నారు.తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన భారీ నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వంకు లేఖ రాశాం. వారినుంచి స్పందన రావాలని రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో మృతిచెందిన వారికి రూ. ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించామని అన్నారు. వరదల సహాయంతో మా మంత్రులు ప్రజలతోనే ఉన్నారు. మా ప్రజలు మమ్మలను అడుగుతారు.. నిలదీస్తారు. వారు మావారే.. మాకు ఓటువేసి గెలిపించారు. మమ్మల్ని అడగకుంటే ఫాం హౌస్ లో పడుకున్న వారిని అడుగుతారా అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఇటువంటి విపత్తు సమయంలో గతంలో ముఖ్యమంత్రులు హామీలు ఇచ్చారు.. కానీ అమలు చేయలేదు. మాది చేతల ప్రభుత్వం.. గత ప్రభుత్వ హామీలుకూడా మేము అమలు చేశారు. రాష్ట్రానికి కూడా ప్రత్యేకంగా విపత్తు నిర్వహణ సంస్థ సిద్ధం చేస్తున్నాం. ముందు బాధితులకు రూ.10వేలు తక్షణం అందిస్తామని చెప్పామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

ఆక్రమణలపై కీలక వ్యాఖ్యలు

రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్, తరహా వ్యవస్థను జిల్లాలకు కూడా విస్తరిస్తాం ఆక్రమణలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైడ్రా ముందుకు వెళ్తుంది. చెరువుల కబ్జాలతోనే ఈ ప్రకృతి వైపరీత్యం చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తప్పవు. నాలాల ఆక్రమణలను ఉపేక్షించేదిలేదు. కబ్జాలు చేసేవారు ఎంతటివారైనా వదిలేదిలేదు. పువ్వాడ ఆక్రమణలపై చర్యలకు కలెక్టర్‌ను ఆదేశించాం. చెరువులు, కుంటల ఆక్రమణల జాబితాలు సిద్ధం చేయాలి. కోర్టుల అనుమతి తీసుకుని ఆక్రమణలు తొలగిస్తాం

తండ్రి, కూతురుకు నివాళి

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గంగారాం తండాలో నునావత్ మోతీలాల్ కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల కిందట కారులో హైదరాబాద్ వెళ్తూ ప్రమాదవశాత్తు ఆకేరు వాగు వరదలో కొట్టుకుపోయి నునావత్ మోతీలాల్, ఆయన కుమార్తె యువ వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని మృతి చెందారు. వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ముఖ్యమంత్రి నివాళులర్పించారు.

ఆకేరు వంతెన పరిశీలన

మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం పురుషోత్తమయ గూడెం వద్ద ఆకేరు వాగు ఉధృతికి కొట్టుకుపోయిన హైలెవల్ వంతెనను, పంట పొలాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, సీతక్క గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం ఆ ప్రాంతం మొత్తం పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ గార్లు పయనిస్తున్న కారు కొట్టుకుపోయినప్రదేశాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. వంతెన పునరుద్ధరణపనులను వెంటనేచేపట్టాలనిఅధికారులను ఆదేశించారు.

అలసత్వం వహిస్తే

కఠిన చర్యలు

- ఆదుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాం
- ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు

టి మీడియా, సెప్టెంబర్ 3,విజయవాడ :

వరదలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ' క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. విపరీతంగా వచ్చిన వరదతో మూడు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఇబ్బందుల నుండి బయటకు తెచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా. 6 హెలికాప్టర్లు, 30 డ్రోన్లు తెప్పించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. 179 సచివాలయవాల పరిధిలో%ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు% ఎలా వెళ్లడానికి సాధ్యమైతే ఆ విధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32 మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుండి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు. ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా%% ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను. బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతో పాటు పాములు వచ్చి చేరుతున్నాయి. దీంతో భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కుటుంబం బాధలో ఉంది. మానవతా దృక్పదంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్ కు సరైన సమాధానం ఇవ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. మూడు రోజులుగా వదర ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా%%.ఇక నుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పదంతో పనిచేసే ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి. అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకు కూడా పిలుపునిస్తున్నా%%సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఏ విధంగా సాయం అందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా, నిత్యావసర సరకులు అందిస్తారా, పరామర్శించి ధైర్యం చెప్తారా%%ఏదైనా మీ శక్తి మేరకకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం.' అని ఆయన అన్నారు.

వారిది చెత్త రాజకీయం

కొందరు చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలి. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సాహించేది లేదు.

మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదు. పెద్ద ఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తాం. మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లు వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. ఇప్పటికే జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటాం.

మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదే విధంగా ఆలోచించాలి. ఎన్నో ఘటనలు చూశాను. అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా.? రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్ ని చంపి నారాసుర రక్త చరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకు రావు.? తప్పులు జరక్కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా.' అని చంద్రబాబు నాయుడు అన్నారు.

మిగతా 3లో..

తడిసి పోయిన వాటి స్థానంలో..

కొత్త సర్టిఫికెట్స్

ముఖ్య మంత్రి రేవంత్ ఆదేశాలు

టి మీడియా,అగస్ట్ 3,ఖమ్మం /మహాభూబాద్ :

ఖమ్మం జిల్లా తో పాటు ఆకేరు వాగు వరద ఉధృతి కారణంగా ఇళ్లల్లో నీరు చేరి పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, ఇతర సర్టిఫికేట్స్ తడిచిపోయిన, పాడైన పోయిన వాటి విషయంలో ఒకే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికీ కొత్త కార్డులు, సర్టిఫికేట్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను అదేశించారు.లి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి గారు ఆకేరు వాగు వరద ఉధృతికి దెబ్బతిన్న ప్రాంతాలను, అక్కడి తండాలను పరిశీలించారు. సీతారాంపురం తండాలో బాధిత కుటుంబాలతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసానిచ్చారు.

ఆకేరు వాగు పొంగిన ప్రతిసారీ సీతారాంతండాతోపాటుపక్కనే ఉన్న మరో రెండు తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ మూడు తండాలను కలిపి ఒకే పెద్ద గ్రామంగా మార్చేందుకు అందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆకేరు ప్రవాహం, నీటి నియంత్రణపై శాస్త్రీయంగా అంచనాలు వేసి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాగు ఉధృతిలో కొట్టుకుపోయి యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఆ కుటుంబానికి ఇల్లు లేదంటూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

రూ.130 కోట్ల విరాళం

- సహాయనిధిలో జమచేసిన పత్రాలు సిఎం కి అందజేత

టి మీడియా,అగస్ట్ 3,హైదరాబాద్ బ్యూరో :

భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి గారు ధన్యవాదాలు తెలిపారు.

వరద ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి వెల్లంపల్లి

టీ మీడియా, సెప్టెంబర్ 3, భవానిపురం (ఎన్టీఆర్ జిల్లా) :
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వరద ముంపుకు గురైన ఊర్మిళా నగర్, ఏకలవ్య నగర్, రెడ్డికాలనీ, జోజి నగర్ ప్రాంతాలలో మంగళవారం మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ మాజీ శాసనసభ్యులు, వెల్లంపల్లి శ్రీనివాసరావు పర్యటించారు. వరద ముంపుకు గురైన ప్రాంతంలోని ప్రజలను పరామర్శిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయంలో ఇలాంటి ప్రకృతి విప్పతులు, వరదలు వచ్చినప్పుడు రిలీఫ్ సెంటర్ లు ఏర్పాటు చేసి ప్రజలను అక్కడికి తరలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాము. జగన్ మోహన్ రెడ్డి తన ప్రభుత్వ హయంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించి వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం అందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజలను ఆదుకున్నారు. వరదల సమయంలో ప్రజలు కనీసం తాగడానికి మంచి నీళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లంపల్లి ఆవేదన చెందారు.

ప్రజల పై టిడిపి కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోంది : వెల్లంపల్లి

బోట్లు పెట్టమని ప్రభుత్వం ప్రచారం చేస్తుంది కానీ బోట్లు లేవని ప్రజలు వాపోతున్నారని వెల్లంపల్లి అన్నారు. రెస్క్యూ సెంటర్లకు తమను తరలించేవాళ్ళు లేరని తమను కాపాడాలని ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారని అన్నారు. బోట్ ఎక్కడానికి 1500, 2000 ఇస్తే గాని బోట్ ఎక్కే పరిస్థితి లేదని ప్రజలు తమ బాధను చెప్తున్నారని, ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎక్కడ ఉన్నాడో తెలీదన్నారు. నిన్న ఈ ప్రాంతానికి వచ్చి బోట్ లో షికారు చేసి వెళ్ళిపోయాడన్నారు. చంద్రబాబు నాయుడు కి రాజకీయం చేయడం తప్ప ప్రజలకు మంచి చేద్దాం అని లేదని వెల్లంపల్లి విమర్శించారు. భారీ వర్షాలను వరదను అంచనావేయడంలో గాని, ముందస్తు చర్యలు తీసుకోవడంలో గాని ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, అధికారులను పెట్టి ప్రజలందరిని సురక్షిత ప్రాంతాలలోకి, రిలీఫ్ సెంటర్ లలోకి తరలించాలని కోరారు. రిలీఫ్ సెంటర్లను అత్యవసరంగా ఏర్పాటు చేయాలి, రిలీఫ్ సెంటర్ లలో అన్ని సౌకర్యలు కలిపించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వెల్లంపల్లి డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ లో రిలీఫ్ సెంటర్ లు లేవు. మూడు రోజులు నుంచి మంచి నీళ్లు లేవు. భోజనం లేదు, కరంట్ లేదన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు కలెక్టర్ ఆఫీస్ లో కూర్చొని ఎం చేస్తున్నాడు, ప్రజల చావును చూస్తుందా ఈ ప్రభుత్వం, చంద్రబాబు నాయుడుకు బాధ్యత లేదా అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి మేమందరం తోడుగా ఉంటాం ప్రజలకు సేవ చేద్దాం, ప్రజలకు మంచి చేయండి అని ఆయన కోరారు.

ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 3, ఛత్తీస్‌గఢ్ :
ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. బీజాపూర్ %-% దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో చోటు చేసుకున్న ఈ ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న ముందస్తు సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ ప్రారంభించారు. సోదాల సమయంలో భద్రతా బలగాలకు మావోలు తారసపడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకూ 10 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.కాగా, 'దంతెవాడ %-% బీజాపూర్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో వెస్ట్ బస్తర్ డివిజన్‌కు చెందని మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం అందింది. పోలీసులు అర్ధరాత్రి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో మావోయిస్టులు %-% పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది' అని దంతెవాడ పోలీసులు తెలిపారు.

పలు చోట్ల హైడ్రాకూల్చివేతలు

టీ మీడియా సెప్టెంబర్ 3: అమీన్ పూర్ :
మండలంలోని ఐలాపూర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 119 భూమి కోర్టు పరిధిలో ఉండగా కొందరు వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని ఫిర్యాదులు అందుకున్న హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు నడుమ ప్లాట్లతో పాటు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అనంతరం అమీన్ పూర్ లోని సర్వే నంబర్ 462 లోని ప్రభుత్వ భూమిలో ఫ్యూజియన్ ప్రైవేటు స్కూల్ లో హైడ్రా సహకారంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 15 గుంటల్లో నిర్మించిన స్కూల్ గేటు, రూమ్స్, స్టేడియాన్ని జేసీబీలతో పోలీసు బందోబస్తు నడుమ తహశీల్దార్ రాధా, హైడ్రా అధికారులు దగ్గరుండి కూల్చివేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహశీల్దార్ రాధా తెలిపారు.

వైద్య కళాశాలను సందర్శించిన శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో:
సెప్టెంబర్ 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా వనపర్తి జిల్లా వైద్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మర్రికుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లాకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602 పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగేచోట స్థలం చదును చేసి శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, కళాశాల భవన గుత్తేదారుకు సూచించారు. అంతకుముందు వైద్య కళాశాల పనుల పురోగతిపై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవలే పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భావనం పూర్తి చేసేందుకు కాల గడువు విధించుకొని రోజుకు ఎంతపని చేయాలి ఎంత చేశారు అనేది నివేదిక రూపొందించి కలెక్టర్ కు తనకు పంపించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తరగతి గదుల తో పాటు బాలుర, బాలికల వసతి గృహాలు డిసెంబర్ వరకు పూర్తి చేసి ఇవ్వాలని, అందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ మొత్తం పూర్తి చేసి గేట్లు అమర్చాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తూ పనిలో వేగంతో పాటు నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. రోడ్లు భవనాల డి. ఈ. సీతారామ స్వామి, తహసిల్దార్ చాంద్ పాషా, ఏ. ఈ, గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది..

- **విప్ లక్ష్మణ్ కుమార్**

టి మీడియా.అగస్ట్ 3, ధర్మపురి :
రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియజేశారు. మంగళవారం జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో దోనూర్ గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో, కమలాపూర్ గ్రామంలో రూ.11 లక్షల వ్యయంతో, నేరెళ్ళ గ్రామంలో రూ.34 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాములను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%%% రైతులకు మేలు చేసే ఇట్టి ఎరువుల గోదాములను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందనీ, రుణాలు మాఫీ కానీ రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రుణమాఫీ కాని రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు.వాటిని త్వరలోనే పరిష్కరించి రుణమాఫీ వారికి వర్తింప చేస్తామని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వందకు వంద శాతం అమలు చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతానికి సంబంధించి లిఫ్ట్ లను కూడా గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వలన పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వాటికి మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తామని, 2016 లో ప్రారంభమైన రోళ్ళ వాగును గత ప్రభుత్వ హయంలో పూర్తి చేయలేదని, దానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ నుండి కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు నా దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, అట్టి విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి దాన్ని కూడా పూర్తి చేస్తామని,అదే విధంగా పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ధర్మపురి నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి నీరు అందిస్తామన్నారు.

గంగమ్మకి మాజీ మంత్రి సింగిరెడ్డి పూజలు

టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :
సప్తసముద్రాలలో ఒకటైన గోపాల సముద్రాన్ని సందర్శించి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామములో విస్తారమైన వర్షాలకు నిండి అలుగు పారుతున్న సందర్భంగా గోపాల సముద్రాన్ని సందర్శించి అలుగు దగ్గర గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ,పూలు సమర్పించి పూజలు నిర్వహించారు.కట్టపైన ఉన్న కట్టమశమ్మ, వేణుగోపాలస్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. అనంతరం కట్టపై కలియతిరుగుతూ నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎం.పి.పి దయాకర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,కృష్ణా రెడ్డి,భాస్కర్ రెడ్డి,సంబ యాదయ్య,రఘువర్ధాన్ రెడ్డి,మల్లక్.సురేష్,ఆంజనేయులు,శ్రీధర్,మాజీ ఎం.పిటి.సి గణేష్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి

టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :
విమోచన హాస్పిటల్ ఎం.డి.డాక్టర్.రాఘవులు సతీమణి మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మరియమ్మ చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ధైర్యంగా ఉండాలి అని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్.తిరుమల్, గులాం ఖాదర్ ఖాన్,స్టార్.రహీమ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల.రాము,తోట. శ్రీను తదితరులు ఉన్నారు.

కొట్టుకుపోయిన లింగాల వంతెన

టీ మీడియా, సెప్టెంబర్ 3,పెనుగంచిప్రోలు:
మున్నేరు వరద ఉద్ధృతికి ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని లింగాల వంతెన కొట్టుకుపోయింది. వంతెనపై పలు చోట్ల పెద్ద గోతులు ఏర్పడ్డాయి. వత్సవాయి, లింగాల గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే పైపులైన్లు సైతం ధ్వంసమయ్యాయి. లింగాల వంతెన కొట్టుకుపోవడంతో జగ్గయ్యపేట నుంచి ఖమ్మం ప్రాంతానికి రాకపోకలకు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం మున్నేరులో వరద ఉద్ధతి సాధారణ స్థాయికి చేరుకుంటోంది. కేవలం 17వేల క్యూసెక్కుల వరద మాత్రమే వస్తోంది. పోలంపల్లి డ్యామ్ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరింది.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

టీ మీడియా, సెప్టెంబర్ 3, గోదావరిఖని ప్రతినిధి:
ఆర్. జి-1 ఏరియా పరిధి ఆర్ వి ఆర్, ఓసి పి, ఓ బి లో పనిచేస్తున్న వోల్వా డ్రైవర్లు, బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికుల రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు శనిగల శ్రీనివాస్ మంగళవారం డిమాండ్ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు ఓబి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతోనే వేలకోట్ల లాభాలు వస్తున్నాయన్నారు. ప్రతినెల ఏడవ తారీకు వేతనాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యమే సర్కులర్ ఇచ్చినప్పటికీ దాని అమలు చేయడంలో అధికారులు పూర్తి స్తాయిలో విఫలమయ్యారన్నారు. నెల అంతా శ్రమపడి పనిచేస్తే జీవితాలు ఎప్పుడు వస్తాయో అని కార్మికులు అయోమయంలో ఉన్నారని ఆరోపించారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదం చేసే యజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ఆర్ వి ఆర్ యజమాన్యం ప్రతినెల ఇదే తంతును కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు టెండర్ను బ్లాక్ లిస్టులో పెట్టడం లేదు తెలపాలన్నారు. వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తామని పేర్కొన్నారు. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనియెడల వోల్వో డ్రైవర్లు బ్లాస్టింగ్ కార్మికులను ఐక్యం చేసి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలి..

- **తహసిల్దార్ పి. రమాదేవి**

టీ మీడియా, సెప్టెంబర్ 3, మహానంది:
గణేష్ నిమజ్జన ఉత్సవాలను మండలంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహానంది తహశీల్దార్ పి. రమాదేవి అన్నారు. మంగళవారం మహానందిలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు, గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులతో గణేష్ ఉత్సవాలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి,జనసేన నాయకులు, కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలతో వినాయక చవితి పండగ సందర్భంగా గణేష్ మండపాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు, శాంతి యుతంగా జరుపుకోవాలని,సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.గణేష్ మండప నిర్వాహకులు, విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక మండపాల్లో విద్యుత్ పరికరాలు లోడుకు తగిన నాణ్యమైన, విద్యుత్ పరికరాలు వాడాలని, విద్యుత్ వైర్లకు జాయింట్లు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ లు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద, గణేష్ మండపాలను ఏర్పాటు చేయరాదన్నారు. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కొరకు విద్యుత్ స్తంభాలు ఎక్కకూడదని, విద్యుత్ సిబ్బందిని సంప్రదిస్తే, వారు అక్కడికి వచ్చి పరిశీలించి కనెక్షన్లు ఇస్తారన్నారు. గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను ఎవరికి ఆటంకం కలగకుండా, భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా,శాస్త్రోక్తంగా నిర్వహించుకోవాలని కోరారు. వినాయక నిమజ్జనాలు చేసే ప్రాంతాల్లో క్రేన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్, ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల శివ,ప్రధాన కార్యదర్శి భూమా సుబ్బరామయ్య, కమిటీ సలహాదారులు గద్వాల రామకృష్ణ, ఈవో ఆర్ డి శివ నాగజ్యోతి,మండల తెదేపా నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్ యాదవ్, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

టీ మీడియా, సెప్టెంబర్ 3, మహానంది:
నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి అని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 6 వ తేదీ సి.పి.ఐ. దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్. సామెల్ పిలుపునిచ్చారు. సోమవారం మహానంది మండలం అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీలో చెంచు. లక్ష్మయ్య అధ్యక్షతనసమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయని, నిత్యావసర వస్తువులతోపాటు, కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయన్నారు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు. పేదల ఆదాయం పెరగకుండా, ధరలు విపరీతంగా పెరగడంతో, ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోందని అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి.దేశంలో జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్న, అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని, డిమాండ్ చేస్తూ జాతీయ సమితి పిలుపుమేరకు, నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ధర్నాను, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సభ్యులు ఉసేని, సత్యం,సురేషు,శీను,రవి,లక్ష్మీదేవి లింగమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో అభివృద్ధి శూన్యం

టీ మీడియా, సెప్టెంబర్ 3, గోదావరిఖని ప్రతినిధి:
రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం, వ్యక్తిగత కక్షలకు ప్రాధాన్యం అని బిజెపి పార్టీ పార్లమెంట్ కోకన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యుడు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాలనలో నివాస స్థలాల కూల్చివేయడం, ఫ్లెక్సీ బోర్డులు పెట్టుకొని జీవనం సాగిస్తున్నటువంటి వారిపై కక్ష సాధించడమే అభివృద్ధ? గత ప్రభుత్వ వైఫల్యాలను ఆసరాగా చేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడం సరైనది కాదన్నారు. గా వ్యక్తి మరణిస్తే వారి బంధువుల వద్ద రూ. 50 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య వెంటనే దీనికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. వెంటనే హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని హిందూ స్మశాన వాటికను నిర్లక్ష్యం చేయరాదని, ఏమీ అభివృద్ధిచేశారని, స్మశాన వాటికను కూడా సరిగా నిర్మాణం చేయలేని పరిపాలన సాగిస్తారు అంటే ప్రజలు విస్మయం చెందుతున్నారని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏ గల్లికి వెళ్లిన సరైన రోడ్లు లేక మొన్నటికి మొన్న 48వ డివిజన్లో కుండి సరిగా లేక ఒక వ్యక్తి దుర్మరణం చెందాడని అన్నారు. కాలువలలో మరమ్మత్తులు లేక ఎక్కడ మురికి నీరు అక్కడే ఆగిపోయి ప్రజలందరూ ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు. మక్కాన్సింగ్ రాష్ట్ర కు పాలనపై ప్రజలు విసుకు చెందారని, గత ఎమ్మెల్యే కంటే తొందరగా ప్రజల నుండి వ్యతిరేకతను మూటగట్టుకున్న మరో ఎమ్మెల్యే మన రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అని చెప్పకనే చెప్పవచ్చు, ప్రజలకు కనీస అవసరాలపై శ్రద్ధ చూపాలని లక్ష్మణ్ యాదవ్ డిమాండ్ చేశారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

- **రూ.5,000 ఆర్థిక సహాయం**

టీ మీడియా సెప్టెంబర్ 03, మహానంది:
మహానంది మండలం మసీదుపురం గ్రామంలో టీడీపి కార్యకర్త ఆవుల సంతోషమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ నరాల జయచంద్రారెడ్డి వారి స్వగృహంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.వారి వెంట టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత

టి మీడియా,అగస్ట్ 3,పెద్దపల్లి బ్యూరో :
భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులు అందజేశారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ లో రెండు రోజుల క్రితం వరదల్లో మృతిచెందిన బిల్ కలెక్టర్ చెప్యాల పవన్, మత్స్యకారుడు గోస్కుల కుమార్ ల కుటుంబాలను పరామర్శించి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేశారు. భారీ వర్షాలతో మృతిచెందిన కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు.

శాంతించు గోదారమ్మ...

- **అర్చకుల పూజలు**

టి మీడియా,అగస్ట్ 3, బాసర :
శాంతించు గోదారమ్మ అంటూ మంగళవారం బాసర పుణ్యక్షేత్రం వద్ద ఆలయ అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నది ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది.ప్రాణం నష్టం, ఆస్తి నష్టం కలగకుండా ఉదయం ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ పూజారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాలతో శాంతి పూజను నిర్వహించి గోదారమ్మకు సారె ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయరామరవు, భక్తులు పాల్గొన్నారు.

అధిక వర్షాలకు ధాతులోపాలను నివారించుకోవాలి

టీ మీడియా, సెప్టెంబర్ 3, మహానంది:
మహానంది మండలంలోని బుక్కాపురం, శ్రీనగరం గ్రామాల్లో అరటి పసుపు పంటలను నంద్యాల డివిజన్ ఉద్యాన అధికారి శ్రీధర్, మహానంది ఉద్యాన పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ముత్యాల నాయుడు మంగళవారం పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక వర్షాలు వల్ల అరటి, పసుపు పంటలలో సిగటోక ఆకుపచ్చ తెగులు, సూక్ష్మ దాతు లోపాలు, ఆకు పచ్చ తెగులు ఎక్కువగా వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

టీ మీడియా, సెప్టెంబర్ 3, గోదావరిఖని ప్రతినిధి:
అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ద

విపత్తు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- అమలు కానీ హామీలతో నట్టేటముంచిన కాంగ్రెస్
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్3, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయక చర్యలు చేపట్టకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై మండిపడ్డారు. మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం పరామర్శించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రమాదాలు జరుగుతున్న హెలికాప్టర్ లేదని చేతుల ముడుచుకొని కూర్చున్నారన్నారు. ప్రచారాలకు ,పార్టీ కార్యక్రమాలకు హెలికాప్టర్ దొరుకుతుంది గాని విపత్తు సమయంలో ప్రజలు ప్రాణాలు పోతుంటే హెలికాప్టర్ దొరకదా అన్నారు. విపత్తు సమయంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు నిత్య అవసరాల సరుకులు, తాగడానికి మంచినీళ్లు, తినడానికి అన్నం ఇవ్వటానికి కూడా ప్రభుత్వం సహకరించడం లేదని మండిపడ్డారు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ యంత్రాంగం ఇన్ని ఉన్నప్పటికీ ప్రజలు ఎక్కడికక్కడ అతలాకుతలమై సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఎక్కడికక్కడ అతలాకుతలమైనటువంటి దినస్థితి దయస్థితిని ఎందుకు ఎందురుకుంటున్నారు. మీ అలసత్వం వల్ల రాష్ట్రం అంతా వరదలతో చిక్కుకుంది అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా శుద్ధ శుద్ధి ఉంటే ఎంత పంటలు నాశనమయ్యాయి పంట వివరాలను ప్రకటించాలి వాళ్లందరికి కూడా ప్రభుత్వపరంగా సాయమందించాలి అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చెప్పిన విధంగా చనిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. 9 నెలలో పాలమూరు రంగారెడ్డి లో ఒక్క పని చేసినట్టు నిరూపించాలన్నారు. పాలమూరు బిడ్డ అయ్యుండి ఏం చేశారన్నారు. కృష్ణా నది నీళ్లు సముద్రపాలు అవుతుంటే ఏం చేస్తున్నారు అన్నారు. జిల్లా మంత్రికి కక్షలు తప్ప అభివృద్ధి అమడ దూరం అన్నారు. ఖమ్మంలో ఇండ్లు మునిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ముగ్గురు మంత్రులు ఉండి ఎలాంటి సహాయం సిగ్గుచేటు అన్నారు. అమలు కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వం ప్రజలను నట్టేట మంచిదన్నారు. ప్రజలు మార్పు కొరకు మీకు ఓట్లు వేశారు తప్ప కాంగ్రెస్ పార్టీ పైన ప్రేమతో ఏదో చేస్తుందనే ఉద్దేశంతో వేయలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఏదైనా చేయాలనే ఒక ప్రణాళిక లేదన్నారు. ప్రభుత్వానికి చేతనైతే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.ఖమ్మం జిల్లాలో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం ఉండి కూడా వరద బాధితులను కాపాడలేనీ స్థితిలో ఉందని దాని కారణంగా తొమ్మిది మంది వృత్యువాత పడ్డారని అన్నారు. వరదలలో చిక్కుకున్న వారిని కాపాడటానికి హెలికాప్టర్ సహాయంతో సంఘటన స్థలానికి సమయానికి చేరి ఉంటే వారు బ్రతికే అవకాశం ఉండేదని దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆనాడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తులతో మృతి చెందిన కుటుంబానికీ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు మరి ఈనాడు పకృతి విపత్తుల కారణంగా మృతి చెందిన కుటుంబాలకు కేవలం 5 లక్షలు ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. బేషరతుగా మృత్తి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు పంట పొలాలు వరదలతో ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేసి బులెటిన్ విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ పుర చైర్మన్ గట్టు యాదవ్, మాజి పుర వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోలెమోని లక్ష్మయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఉంగ్ల%శీ% తిరుమల్, బీఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం సింగల్ విండో అధ్యక్షుడు రఘువరన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు సుగూరు రాము, గులాం ఖాదర్ ఖాన్, స్టార్ రహీమ్, పరంజ్యోతి, మాధవరెడ్డి మహేశ్వర్ రెడ్డి శేఖర్ నాయక్ జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, తోట శ్రీను వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం

టీ మీడియా, సెప్టెంబర్ 3, హైదారాబాద్ :

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని పలు గ్రామాలు విలీన జాబితాలో ఉన్నాయి. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో.. బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ తారామతిపేట పంచాయతీలు విలీనంశంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనంనార్సింగి మున్సిపాలిటీలో.. మీర్జాగూడ గ్రామపంచాయతీతుక్కుగూడ మున్సిపాలిటీలో..హర్షగూడ గ్రామపంచాయతీ, మేడ్చల్ మున్సిపాలిటీలో.. పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లినాగారం మున్సిపాలిటీలో.. బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు వీలినం.పోచారం మున్సిపాలిటీలో..వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనంఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనంగుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో.. మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు , తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనంచేసారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

టీ మీడియా ,సెప్టెంబర్ 3, పెద్దదోర్నాల:

ఏలూరి లక్ష్మీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న విషయం అందరికి తెలిసిందే.ఇటీవల పెద్దారవీడు మండలంలో కొత్తపల్లి గ్రామంలో నీటి కుంటలో పడి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతి చెందిన అరవిటి ఏడు కొండలు,కొత్తపల్లి శివ ప్రసాద్ ఆచారి, కొత్తపల్లి మన్ను ఆచారి ల కుటుంబ సభ్యులకు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరి రూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఈతకు వెళ్లి చిన్న పిల్లలు మృత్యు వాతకు గురికావడం విషాదకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.మండల టిడిపి సీనియర్ నాయకులు గొట్టం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన పిల్లల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి పీవి కృష్ణారావు,పెద్దారవీడు, పెద్ద దోర్నాల మండలాల బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ ఏర్పాటు

టీ మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్:

తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

వరద బాధితులకు వైసీపీ రూ.కోటి సాయం

టీ మీడియా, సెప్టెంబర్ 3,అమరావతి

భారీ వర్షాలు, వరద నీటి ప్రవాహానికి ఏపీ ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ తరపున రూ.కోటి ప్రభుత్వానికి ప్రకటించారు. అమరావతి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, పలువురు మాజీ మంత్రులు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నేతలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వరద బాధితులకు ఆర్థిక సాయం ఇవ్వాలని సమావేశంలో వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలో సోమవారం తాను చేసిన పర్యటనలో వరద బాధితుల సమస్యలను స్వయంగా చూశానని జగన్ అన్నారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని జగన్ వివరించారు.

తండ్రిని పట్టించుకోని కొడుకుకి గిఫ్ట్ డీడ్ రద్దు

-6 ఎకరాల భూమిని తిరిగి తండ్రి పేరిట మార్చిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్

టి మీడియా,సెప్టెంబర్ 3,ధర్మారం(పెద్దపల్లి): వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వట్టించుకోవట్లేదంటూ కొడుకు పేరిట చేసిన ఆస్తి గిఫ్ట్ డీడ్ను తిరిగి తండ్రి పేరిట బదిలీ చేస్తూ పెద్ద పల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పైడిచింతలపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపురెడ్డి తన కుమారుడైన గడ్డం స్వామిరెడ్డికి వివిధ సర్వే నంబర్లలోని తనకున్న 6 ఎక రాల 5 గుంటల భూమిని గిఫ్ట్ డీడ్ చేశారు. అయితే కొంతకాలంగా తన బాగోగులు చూసుకోవట్లేదని కొడుకుపై పెద్దపల్లి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన ఆర్డీవో.. స్వామిరెడ్డికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా కొడుకు ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసిగిపోయిన బాపురెడ్డి గతంలో తన కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేసేందుకు దరఖాస్తు సమర్పించారు. ఆ దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరువ ర్గాలకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఆర్డీవో ఉత్తర్వుల అమల్లో స్వామిరెడ్డి నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ నిర్ధారిం చారు. దీంతో వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 ప్రకారం గడ్డం బాపురెడ్డి కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేసి తిరిగి తండ్రి పేరిట బదిలీ చేయాలని నిర్ణయించారు. అలాగే తండ్రి పోషణకు ప్రతి నెలా రూ. 10వేలను ఆయన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కుమారుడు స్వామి రెడ్డి, కుమార్తె సింగిరెడ్డి లతను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తల్లి దండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత సంతానంపై ఉంటుంద ని.. ఈ విషయంలో నిర్లక్ష్యం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

చనిపోయిన వారి విషయంలోనూ అబద్ధాలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

టీ మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం :

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు చనిపోయిన వారి విషయంలోనూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. చనిపోయిన వారి విషయంలో సంఖ్య తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి 16 మంది చనిపోయినట్టు చెప్పారు. కానీ మా వద్ద స్పష్టంగా వివరాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలకు, వరదలకు 30 మంది చనిపోయిన వారి వివరాలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మంది, మహబూబాబాద్‌లో 3, సూర్యాపేటలో ఇద్దరు, , ములుగులో ఇద్దరు, ఆదిలాబాద్‌లో ఒక్కరు, నారాయణపేటలో ఇద్దరు, నాగర్‌కర్నూల్‌లో గుర్తు తెలియని డెడ్ బాడీ దొరికింది. వనపర్తిలో ఒకరు, పెద్దపల్లిలో ఇద్దరు, కామారెడ్డిలో ఒకరు, సిద్దిపేటలో ఇద్దరు, రంగారెడ్డిలో ఇద్దరు చనిపోయారు. ప్రభుత్వం ఏమో 16 మంది అని చెబుతున్నారు. మరణాల విషయంలోనూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు.భక్తరామదాసు, పాలమూరు ఎత్తిపోతల పంప్ హౌస్‌లు నీట మునిగాయి. దీనికి పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. 2 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించి ఉంటే వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉండకపోయేది. నష్టపోయిన పంటకు ఎకరానికి రూ. 30 వేలు ఇవ్వాలని గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు రూ. 30 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మీ తప్పిదం వల్ల సాగర్ కెనాల్ తెగిపోయింది. రైతులు బాధపడుతున్నారు. కన్నీళ్లు పెట్టుకున్నారని హరీశ్‌రావు తెలిపారు.అన్ని మేమే చేస్తే సీఎం కుర్చీలో నువ్వు ఎందుకు రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ కాలేదంటే హరీష్ రావు ఇంటింటికి పోయి కాగితాలు జమచేసి తెచ్చి ఇవ్వాలంటాడు. కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించకపోతే కేసీఆర్ వెళ్లి ఢిల్లీలో దీక్ష చేయాలంటాడు. వరదలు వచ్చినాయి సహాయం చేయండి అంటే బీఆర్ఎస్ వాళ్ళు చేయాలంటాడు. అన్ని మేమే చేస్తే సీఎం కుర్చీలో నువ్వు ఎందుకు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు.

రాహుల్, ఖర్గేతో సీఎం హేమంత్ సోరెన్ భేటీ

టీ మీడియా, సెప్టెంబర్ 3,ఢిల్లీ:

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ మంగళవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. తాను కాంగ్రెస్ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిశానని, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇరు పార్టీలు త్వరలో చర్చలు ప్రారంభిస్తాయని జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ తెలిపారుఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తాను వీరిని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని చెప్పారు. రానున్న జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడంపై తాము చర్చిస్తామని తెలిపారు. తాము పూర్తి బలంతో జార?ండ్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఇక హేమంత్ సోరెన్‌తో పాటు ఆయన భార్య కల్పనా సోరెన్ కూడా కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీలో పాలుపంచుకున్నారు. కాగా, అంతకుముందు జార?ండ్ సీఎం సోరెన్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సూఫీ సన్యాసి ఖ్వాజా గరీబ్ నవాజ్‌ను సందర్శించారు. రాష్ట్రం, దేశం సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కాగా జేఎంఎం సీనియర్ నేత, జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ ఇటీవల పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరడం హేమంత్ సోరెన్‌తో పాటు పాలక జేఎంఎంకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

వరద బాధితుల బాధలు

- భావోద్వేగానికి లోనైన హరీశ్‌రావు

టీ మీడియా, సెప్టెంబర్ 3, ఖమ్మం :

ఖమ్మం వరద ప్రాంతాల్లో బాధితులు తమ బాధలు చెప్పుకుంటుంటే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కరుణగిరి రాజీవ్ గృహకల్ప, వెంకటేశ్వర నగర్, కాలువొడ్డు, బొక్కల గడ్డ ప్రాంతాల్లో బురదలో కాలి నడకన పర్యటిస్తూ ప్రజల కష్టాలను హరీశ్‌రావు తెలుసుకున్నారు.కడుపుకు ఇంత తిండి పెట్టేవాళ్లే ఈ ప్రభుత్వంలో లేరా అని.. ప్రభుత్వం పట్టించుకోలేదని, సహాయం చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు కేవలం ప్రచారం కోసం వచ్చిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు కానీ.. కనీసం కారు కూడా దిగకుండా చేతులు ఊపుతూ వెళ్లారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వరదల్లో సర్వం కోల్పోయామని, కట్టుబట్టలతో రోడ్డు మీద నిలుచున్నామని, తినడానికి తిండి తాగడానికి నీరు కూడా లేవని.. బురదలో ఉండడానికి నీడ లేక చిన్నపిల్లలతో నరకయాతన అనుభవిస్తున్నామని బాధితులు చెబుతుంటే హరీశ్‌రావు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వరద ధాటికి ఇళ్లల్లోకి నీరు చేరుకోవడంతో సర్టిఫికెట్లు అన్ని తడిసిపోయాయని పలువురు పిల్లలు హరీశ్‌రావు దృష్టికి తీసుకొచ్చారు.

వేగంగా పునరుద్ధరణ పనులు

- సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్

టి మీడియా,సెప్టెంబర్ 3,ఖమ్మం: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు చోట్ల స్తంబాలు విరిగి పడడం, ట్రాన్స్ఫార్మర్లు నీటిలో మునిగిపోవడం, ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు , ఇన్సులేటర్లు దెబ్బతినడం వలన విద్యుత్ అంతరాయాలు తీవ్రంగా జరగడం పట్ల ఖమ్మం సర్కిల్ పరిధిలో వేగంగా విద్యుత్ పున్నరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ తెలిపారు . ఈ సందర్భంగా సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ మాట్లాడుతూ ... విద్యుత్ సరఫరా లో ఎక్కడ అంతరాయాలు లేకుండా సిబ్బంది అహోరాత్రులు శ్రమించి యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరణ పనులు చేపట్టామని , ఎక్కడ కూడా అంతరాయాలు లేకుండా సరఫరా అందించామన్నారు . పక్క డివిజన్ లో ఉన్న సిబ్బంది ని కూడా పిలిపించుకొని పున్నరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు . కొన్ని చోట్లా నీళ్లలో గృహాలు మునగడం చేత వారికి కరెంట్ సరఫరా అందించలేకపోతున్నామని , కారణం తడిగా ఉండటం చేత షాక్ కు గురైయ్యే ప్రమాదం ఉందని అన్నారు . వర్షాన్ని, వరదలను సైతం లెక్కచేయకుండా చాలా సాహసోపేతంగా సిబ్బంది పనిచేస్తున్నారని ఈ సందర్భాంగా వారిని అభినందించారు . ఏజెన్సీలు అందుబాటులో బాటులో ఉన్నాయని అన్నారు . సరిపడా మెటీరియల్ ఉందని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా ఉండేందుకు మరింత అప్రమత్తంగా సిబ్బంది ఉండాలన్నారు. పునరుద్ధరణ పనులు చేసేటప్పుడు సిబ్బంది తప్పనిసరిగా స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు. వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని , విద్యుత్ స్తంభాలు, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాద్దన్నారు . స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేప్పట్టరాదని కోరారు . గుర్తింపు ఉన్న ఎలెక్ట్రిషియన్ తో మాత్రమే స్విచ్ బోర్డు లను , వైర్లను రిపేర్లు చేసుకోవాలని సూచించారు . విద్యుత్ పట్ల జాగ్రత్త వహించండి. ప్రమాదాలు కొని తెచ్చుకోకండి అన్నారు .

వ్యాధుల పట్ల అప్రమత్తం

- కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్

టి మీడియా,సెప్టెంబర్ 3, ఖమ్మం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కమీషనర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నగరంలోని మంచికంటినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. నష్టాన్ని చూసిన కమీషనర్ వారికి ఏమేం కావాలో అడిగి తెలుసుకున్నారు. మొబైల్ హెల్త్ బృందాలను ఏర్పాటుచేసినట్లు, ఇంటింటికి మొబైల్ బృందాలు తిరిగి, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా మొబైల్ బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వరదల కారణంగా వ్యాధుల బారిన పడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కమీషనర్ ఆదేశించారు.వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, డిప్యూటీ డిఎం&హెచ్ఓ డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, అధికారులు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

5 నిమిషాలు షో చేసి వెళ్లారు

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా.? ఒక్కరినైనా రక్షించారా..కనీసం పలకరించారా.? వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్ లాగే వ్యవహరించేవారు. వీఆర్ లో పెడితే పని చేయరా%శ%జీతం తీసుకోవడం లేదా.? ప్రజలు ఉంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్ హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు..అందుకే మానవతా దృక్పందంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం హెచ్చరించారు.